సామాజిక భవనం ప్రారంభం

విజయనగరం: నగరంలోని ఒకటో డివిజన్ సాకేటివీధిలో నూతనంగా నిర్మించిన సామాజిక భవనాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానికులు సామాజిక భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రారంభోత్సవం అనంతరం వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి ముద్దాడ మధు, జోనల్ ఇన్‌చార్జ్ మచ్చు శ్రీనివాసరావు మాట్లాడుతూ, కోలగట్ల కృషితో నగరం అన్ని విధాలా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్, కో ఆప్షన్ సభ్యురాలు ముద్దాడ రమణి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సామాజిక భవన శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి

అంబేడ్కర్ అందరివాడు..

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

పూసపాటిరేగ: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరివాడని, పేదరిక నిర్మూలనకు ఆయన ఎంతో కృషి చేశారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నెల్లిమర్ల నియోజకవర్గ దళిత సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 19న విజయవాడలో అంబేడ్కర్ విగ్రహం ప్రారంభించనున్నట్లు చెప్పారు. దేశంలోనే ఎత్తైన అంబేడ్కర్ విగ్రహం నెలకొల్పిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో కేవలం ఆ పార్టీ కార్యకర్తలకే పథకాలు అందేవన్నారు. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు ఎన్. సత్యనారాయణరాజు, అల్లాడ రమేష్, ప్రజాప్రతినిధులు మహంతి జనార్దనరావు, దేశెట్టి గణేష్, టొంపల సీతారాం, డి. లక్ష్మణరెడ్డి, ఎల్లాజీ, దేబార్కి అప్పారావు, సంతు, రమణ, ఎద్దు సుజాత, ఎంపీడీఓ రాధిక, తహసీల్దార్ ఇ.భాస్కరరావు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

CHANGE OF NAME

I **VYASAM SOBHA RANI** W/o **VYASAM SATYA RAJU NAIDU** Age 59Years Present Residing at MIG-1-178, Phase-II, KAP Vuda Colony, Contonment, Vizianagaram. **VYASAM SOBHA RANI** (New Name) **VYASAM VENKATA SOBHA RANI** (old name) Hence after all My Documents and correspondence will be Continue with my New Name **VYASAM SOBHA RANI.** Iam issuing this declaration way of Affidavite Notary.





















హోదాకు తగిన అభివృద్ధి..

విజయనగరం:

కార్పొరేషన్ హోదా దక్కించుకున్న విజయనగరం అభివృద్ధిపథంలో దూసుకుపోతోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నేతృత్వంలో అభివృద్ధి కొనసాగుతోంది. 2014 ఎన్నికల అనంతరం విజయనగరానికి కార్పొరేషన్ హోదా దక్కగా.. అప్పటి పాలకులు తమ పదవుల కోసం ఆ ఉత్తర్వులు అమలు కానివ్వలేదు. 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి విజయనగరం కార్పొరేషన్‌పరిధిలో శత, ద్విశత శంకుస్థాపనల పేరిట అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రారంభోత్సవాలు కూడా చేశారు. గత టీడీపీ హయాంలో రహదారుల విస్తరణ పేరిట పనులు ప్రారంభించి వదిలేసిన మార్గాల్లో సైతం రోడ్లు వేశారు. ప్రధాన జంక్షన్‌లను సుందరీకరించారు. నగరంలోని ప్రధాన మార్గాల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. చెరువులను అభివృద్ధి చేసి సుందరంగా తీర్చిదిద్దారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నగరంలో ఏడు అర్బన్ హెల్త్‌సెంటర్లు ఏర్పాటు చేయలని నిర్ణయించి, ఇప్పటికే ఐదింటిని ప్రారంభించారు. రాష్ట్రంలో మొట్టమొదటిగా మహిళల కోసం ప్రత్యేకంగా పార్కును విజయనగరంలోనే ఏర్పాటు చేశారు. అలాగే పురాతనమైన గంటస్తంభం, మూడులాంతర్ల జంక్షన్లను అభివృద్ధి చేశారు. ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించడంలో భాగంగా శివారు ప్రాంతాల్లో నూతనంగా ఐదు వాటర్ ట్యాంక్‌లు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో పాటు వార్డు సందర్శనలలో గుర్తించిన ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో పాలకులు సఫలమయ్యారు.



విద్యుత్ కాంతులతో గంటస్తంభం



ఐ లవ్ విజయనగరం ఐకాన్

పట్టణ పేదలకు గృహయోగం

- 352 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పంపిణీ
- ఇళ్ల తాళాలను అందజేసిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: నగరంలో నివసిస్తున్న నిరుపేదలకు ముందుగానే సంక్రాంతి పండగ వచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ముందుగా గుర్తించిన పేదల కోసం సారిపల్లిలో నిర్మించిన టిడ్కో ఇళ్ల పంపిణీ కార్యక్రమం గురువారం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, తదితరులు 352 మంది లబ్ధిదారులకు ఇళ్ల తాళాలను అందజేశారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ, ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అందరి సహకారంతో నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. స్థానిక శాసనసభ్యుడిగా మరో అవకాశం కల్పిస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ పీవీడీ ప్రసాదరావు, టిడ్కో ఈఈ అరుణ, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, హౌసింగ్ కమిటీ సభ్యులు ఎస్‌వీవీ రాజేష్, కంటుభుక్త తవిటరాజు, మారోజు శ్రీనివాసరావు, గాదం మురళి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.



అర్హులకు టిడ్కో ఇళ్ల తాళాలను అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

సేవా దృక్పథంతో సేవలు..

- డాక్టర్ మోపాడ ప్రవీణ్‌కుమార్



విజయనగరం ఫోర్ట్: పట్టణంలోని కాస్వి ఆస్పత్రిలో సేవా దృక్పథంతో సేవలు అందిస్తున్నామని ఆస్పత్రి ఎం.డి డాక్టర్ మోపాడ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన సాక్షితో మాట్లాడుతూ, తమ ఆస్పత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, ఈఎన్‌టీ, అప్తామాలజీ, పలమనాలజీ, సైకియాట్రీ, అంకాలజీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరోసర్జరీ, ఈఎన్‌టీ, న్యూరాలజీ, యూరాలజీ, పిడియాట్రిక్, తదితర విభాగాల్లో 24 గంటలూ సేవలు అందిస్తామన్నారు. ఎంఆర్‌ఐ స్కాన్, సిటి స్కాన్, అల్ట్రాసౌండ్, ఎక్సరే వంటి సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శస్త్రచికిత్సలు చేస్తామన్నారు.















